**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల　గురువారం 1 ఆగస్టు 2024　పేజీలు : 4 వేల : 2.00


## నూతన గవర్నర్ కి స్వాగతం పలికిన సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, (మనవార్త)** తెలంగాణ నూతన గవర్నర్ గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మకి శంషాబాద్ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. సీఎం తోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,డీజీపీ జితేందర్, త్రివిధ దళాల అధికారులు,రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు హర్కార వేణుగోపాల్ రావు,ఇతర ఉన్నతాధికారులు కూడా స్వాగతం పలికినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నూతన గవర్నర్ సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు.

## వాయనాడ్ మృతుల సంఖ్య అంతకంతకు పెరుగుతుంది



**మన వార్త** వాయనాడ్ ముండక్కై కొండచరియలు విరిగిపడటంతో అక్కడి జనజీవనం అస్తవ్యస్థమైంది. వాయనాడ్‌లోని ముండక్కై, చురల్‌మలలోమంగళవారం తెల్లవారుజామున కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య 151కి చేరింది. 211 మంది తప్పిపోయిన వారి జాబితాలో ఉన్నారు. కేరళను కుదిపేసిన అతిపెద్ద ప్రమాదంగా ఈఘటన నిలిచింది. కొండచరియల కింద పడిన అనేక మందిని సహాయక బృందాలు రక్షించగా.. 191 మందికి పైగా బాధితులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అనేక కుటుంబాలు ఒంటరిగా ఉన్నాయి. భారీ రెస్క్యూ మిషన్ నిన్న అర్ధరాత్రి వరకు కొనసాగింది. తిరిగి బుధవారం ఉదయం నుండి మళ్లీ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇంకా ఆచూకీ లభించని వారిలో టీ, కాఫీ తోటల్లో పని చేసే కార్మికులతో పాటు వారి కుటుంబాలు ఉన్నాయి. విపత్తు సంభవించినప్పుడు తమ కుటీరాల్లో నిద్రిస్తున్న పశ్చిమ బెంగాల్, అస్సాం నుండి వలస వచ్చిన కార్మికులు కూడా తప్పిపోయిన వారిలో ఉన్నారు. వీరి సంఖ్య సుమారు 500మందికిపైగా ఉండవచ్చని తెలుస్తోంది.


## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేషన్ కార్డుపై ఆసక్తికర వ్యాఖ్యలు




**మన వార్త** తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. అదే విధంగా ప్రస్తుతం పద్దులపై కూడా తెలంగాణ అసెంబ్లీలో చర్చలు నడుస్తున్నాయి. ఇక బీఆర్ఎస్, కాంగ్రెస్ ల మధ్య మాటల తుటాలు పేలుతున్నాయి. ఒకరిపై మరొకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే.. తెలంగాణలో ఇప్పుడున్న పరిస్థితికి అప్పటి బీఆర్ఎస్ కారణమని కాంగ్రెస్ నేతలు విమర్శిస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు కూడా అదే రేంజ్ లో గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. ఈ క్రమంలో అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రేషన్ కార్డుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం అర్హులైన ప్రతిఒక్క లబ్ధి దారుడికి రేషన్ కార్డు, పథకాలు అందేలా చూస్తుందన్నారు. పేదలకు కూడా సన్న బియ్యం అందిస్తామన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం మాత్రం చిత్త శుద్ధితో ఉందని, ప్రజలకు మంచి చేస్తామంటూ కూడా క్లారిటీ ఇచ్చారు. ఆగస్టు 1 క్యాబినెట్ భేటీ అవుతుందని,దానిలో విధివిధానాలను రూపొందిస్తామన్నారు. అందరి సూచనలు తీసుకుని, ప్రజలకు మేలు చేసేలా రేషన్ కార్డుపై సరైన నిర్ణయం తీసుకుంటామని కూడా మంత్రి ఉత్తమ్ క్లారిటీ ఇచ్చారు. గతంలో సివిల్ సప్లై శాఖ మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్.. సరైన విధంగా శాఖను నిర్వహించలేదన్నారు. అనేక లోటు పాట్ల వల్ల.. ఈరోజు పేదలకు సన్న బియ్యం అందించడానికి కష్టమౌతుందన్నారు. తాము మాత్రం ప్రజలకు సన్నటి బియ్యంతో పాటు.. అనేక పథకాలు అందేలా చూస్తామన్నారు. గతంలో చెప్పిన విధంగా బీపీఎల్ కు దిగువన ఉన్న వారికి అన్నిరకాల పథకాలు అందుతాయన్నారు. కొందరు అక్రమంగా రేషన్ కార్డులు సంపాదించి ప్రభుత్వంను మోసం చేశారన్నారు. ఇలాంటి రేషన్ కార్డుల్ని ఏరివేసి నిజమైన లబ్ధి దారులకు మాత్రమే పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని కూడా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## హైకోర్టు సంచలన తీర్పు నిందితుడికి ఉరిశిక్ష



నార్సింగిలో ఘాతుకానికి పాల్పడ్డ దోషికి ఉరిశిక్ష విధిస్తూ తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు వెలువడించింది. 2018 నార్సింగిలో నాలుగున్నరేళ్ల బాలిక లైంగిక దాడి, హత్యకు గురైంది. బాలికపై సెంట్రింగ్ కార్మికుడు దినేష్‌కుమార్ లైంగికదాడికి పాల్పడి హత్య చేశాడు. 2021లో దోషి దినేష్‌కుమార్‌కు రంగారెడ్డి కోర్టు ఉరిశిక్ష విధించగా, ఆ తీర్పును సవాల్ చేస్తూ నిందితుడు హైకోర్టును ఆశ్రయించాడు. ఇవాళ ఆ పిటిషన్‌పై విచారణ జరిగింది. రంగారెడ్డి కోర్టు తీర్పును హైకోర్టు సమర్థించింది.

## రేవంత్ రెడ్డి ఫొటోకు క్షీరాభిషేకం




**మన వార్త** తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులకు 30 శాతం పీఆర్సీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఫొటోకు సిరిసిల్లలో మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సంఘం సారథి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడ్మల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో రోజులుగా సాంస్కృతిక సారథి కళాకారులకు జీతాలు పెంచడం ఆనందంగా ఉందన్నారు. హుజూరాబాద్... తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులకు పీఆర్సీ పెంపుపై హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సీఎం, మంత్రుల ఫొటోలకు మంగళవారం క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన 583 మంది కళాకారులకు పీఆర్సీ పెంచి రూ. 24,514 ఉన్న జీతాన్ని రూ. 31,868 పెంచడం హర్షనీయమన్నారు.

## ఉదయం టిఫిన్ మానేస్తున్నారా..?



**మన వార్త** ఈ బిజీ లైఫ్‌లో చాలా మంది ఉదయం టిఫిన్ చేయకుండా డ్యూటీకి వెళ్లడం మనం చూస్తున్నాం. మీరు కూడా అదే చేస్తే జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. తొందరపడి అల్పాహారాన్ని విస్మరించే మీ అలవాటు మిమ్మల్ని తీవ్రమైన వ్యాధులకు గురి చేస్తుంది. టిఫిన్.. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా మీ శక్తి స్థాయిని ఎక్కువగా ఉంచుతుంది. ఇది జీవక్రియను ప్రోత్సహిస్తుంది. ఉదయం పూట చేసే మొదటి భోజనం రోజంతా మిమ్మల్ని శక్తివంతంగా ఉంచుతుంది. దీని లోపం ఏ వ్యక్తినైనా లోపల నుండి బలహీనపరుస్తుంది. దీనివల్ల వ్యాధుల ముప్పు పెరుగుతుంది. అల్పాహారం మానేస్తే ఆరోగ్యానికి ఎంత హాని కలుగుతుందో తెలుసుకుందాం. ఇది మిమ్మల్ని 5 తీవ్రమైన వ్యాధుల బారిన పడేలా చేస్తుంది. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. తక్కువ తింటే ఊబకాయం తగ్గుతుందని చాలా మంది అనుకుంటారు. దీని కోసం కొందరు ఉదయం అల్పాహారం మానేస్తున్నారు. మీరు కూడా అదే చేస్తుంటే అది మీకు హానికరం. ఉదయం అల్పాహారం తీసుకోకపోవడం వల్ల ఊబకాయం పెరుగుతుంది. దీనికి కారణం మధ్యాహ్న భోజనంలో అతిగా తినడం, దీని కారణంగా వ్యక్తి బరువు పెరుగుతాడు. డయాబెటిస్‌కు బ్రేక్‌ఫాస్ట్ స్కిప్పింగ్ కారణాల వల్ల అల్పాహారం తీసుకోని వ్యక్తులకు మధుమేహం వచ్చే ప్రమాదం కూడా చాలా రెట్లు పెరుగుతుంది. వీరికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువ. దీన్ని నివారించడానికి అల్పాహారం తప్పకుండా తీసుకోవాలి. ఉదయం పూట అల్పాహారాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందవు. దీని వల్ల ఎనర్జీ లెవెల్ తగ్గిపోతుంది. దీని వల్ల అలసటగానూ, బలహీనంగానూ అనిపిస్తుంది. ఆకలి కారణంగా మానసిక స్థితి కూడా చెడుగా ఉంటుంది. ఉదయం అల్పాహారం తీసుకోకపోవడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది.

## మామహిళా శాసనసభ్యులపైన అకారణంగా నోరు పారేసుకున్న ముఖ్యమంత్రి



**–సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్..**

మామహిళా శాసనసభ్యులపైన అకారణంగా ముఖ్యమంత్రి నోరు పారేసుకున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేటీఆర్ అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి నికృష్టంగా మాట్లాడారని, ఈ అవమానం కేవలం సబితక్కకు సున్నితక్కకు జరిగింది కాదు తెలంగాణ ఆడబిడ్డలు అందరి పట్ల జరిగిన అవమానమన్నారు. మహిళలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడడం శోచనీయమని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమంత్రి అన్ఫిట్ ముఖ్యమంత్రి అని కేటీఆర్ విమర్శించారు. నోరు జారితే ఎవరైనా వెనక్కి తీసుకుంటారు కానీ కండకావరంతో ముఖ్యమంత్రి ఆడబిడ్డలను అవమానించారని, తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగుల్తదని ఆయన నిప్పులు చెరిగారు. మా ఇద్దరూ మహిళా నేతలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలైన గొప్ప ఆడబిడ్డలు అని, ప్రజల దీవెనలు కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చినవాళ్లు అని కేటీఆర అన్నారు. నీ లెక్క పార్టీలు మారి పదవులు తెచ్చుకున్న వాళ్ళు కారు%౹ా% సీఎం గుర్తుంచుకోవాలని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి సిగ్గు తెచ్చుకొని%౹ా% బుద్ధి తెచ్చుకొని బేశరతుగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఏ మొహం పెట్టుకుని వచ్చినవని ఉపముఖ్యమంత్రి అనడం అన్యాయమని, ఆడబిడ్డల గురించి అంత ధైర్యంగా మాట్లాడే అధికారం నీకు ఎవరు ఇచ్చిర్రు భట్టి గారు అని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్లు అధికారంలో ఉన్న ఏరోజైనా ఒక్కరోజైనా ఆడబిడ్డలను అవమానించామా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గారిని ఏకవచనంతో మాట్లాడినము అని అభ్యంతరం చెప్తే వెంటనే మార్చుకున్నాం అది మాకు కేసీఆర్ నేర్పించిన సంస్కారమని, తెలంగాణ ఈరోజు మా ఆడబిడ్డలకు జరిగిన అవమానం మొత్తం తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానమన్నారు. ముఖ్యమంత్రి సిగ్గు బుద్ధి జ్ఞానం తెచ్చుకొని సంస్కరించుకో.. ఇకనైనా ముఖ్యమంత్రి సమయం ఎంతో వివరించకుంటే ఊరుకునేది లేదన్నారు. ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ పారిపోయారన్నారు.

# విలయతాండవం ఆడుతున్న దోమలు – విలవిలలాడుతున్నప్రజలు



- కుట్టిన చోట దద్దుర్లు మంట..
- ప్రాణి చిన్నది పెద్ద ప్రాణాలకు ముప్పు..
- రోగాల బారిన పడుతున్న జనం..
- పన్నుల వసూలలోనే శ్రద్ధ..
- నివారణ చర్యలు శూన్యం..

**జమ్మికుంట, జూలై 31( మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో మునుపెన్నడూ లేనంత స్థాయిలో దోమలు విజృంభిస్తూ విలయ తాండవం ఆడుతున్నాయి. వీటితో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా జనావాసాల పైకి దండయాత్ర చేస్తున్నాయి..దోమల వల్ల ప్రజలు జ్వరాలతోపాటు పలు రకాల రోగాలకు గురవుతున్నారు.**ప్రజలు రోగాల పాలు..**ప్రాణి చిన్నదే కాని పెద్ద ప్రాణాలకు ముప్పు కలిగిస్తుంది. దోమల నివారణకు దోమల బ్యాట్లు, రీఫిల్స్, దోమల కాయిల్స్ వాడుతున్నా ఫలితం కనిపించడం లేదు కాని జేబులు ఖాళీ అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈసారి దోమలు విపరీతంగా వృద్ధిచెందడంతో అధిక జనం రోగాలబారిన పడే పరిస్థితి ఉంటోందని పలువురు ఆందోళన చెందుతున్నారు. జనావాసాలపైనే కాకుండా పశువులపైనా దోమల దాడి తీవ్రంగా ఉంది. అవి ఎడాపెడా కుడుతూ పశువుల రక్తాన్ని పీల్చేస్తుండడంతో పాల దిగుబడి తగ్గిపోతిందని పాడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగనిరోధకశక్తి తక్కువగా ఉండే చిన్నారులు, వృద్ధులపై దోమకాటు ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. దోమకాటు బాధితులు పలు రుగ్మతలతో బాధపడుతూ ఆసుపత్రుల పాలవుతున్నారు. జిల్లా వ్యా ప్తంగా దోమల ఉధృతి తీవ్రంగా ఉన్నా వాటి నివారణకు అధికారులు తీసుకుంటున్న చర్యలు శూన్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు.**కంటిమీద కునుకులేకుండా పోతోంది..**దోమలు ఉదయం, రాత్రి జనానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నా అధికారులకు పట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు.





ప్రజలను చైతన్యపరుస్తూ ప్రతీ శుక్రవారం చేపట్టే డ్రై డే ఇప్పుడు ఎక్కడా కనిపించడంలేదు.పల్లెల్లో, పట్టణాల్లో పారిశుధ్యం లోపించడంతో దోమల ఉధృతి అధికమైంది. డ్రైన్‌లకు అవుట్‌లెట్‌లు లేకపోవడంతో,ఇటీవల కురిసిన ముసురుకు ఎక్కడ మురుగు అక్కడే నిలిచిపోయి దోమలు వృద్ధిచెందుతున్నాయి.వాడలలలోను దోమలు రాయ్ రాయ్ మంటూ ఇంట్లోకి వచ్చేస్తున్నాయి.దోమల కాట్లతో కాళ్ళు, చేతులు మండిపోతున్నాయని, అవి కుట్టిన చోట దద్దుర్లు వస్తున్నాయని గగ్గోలు పెడుతున్నారు. దోమల నివారణకు ఎక్కడ ఫ్యాకింగ్ కనిపించడం లేదు.పారిశుధ్యం మెరుగు పడడం లేదు.ప్రభుత్వం లక్షలు వెచ్చించి సరఫరా చేసిన ఫాగింగ్ మిషన్లు కార్యాలయాలలో అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. వినియోగించకపోవడం వల్ల దోమలసంతతి విపరీతంగా పెరిగిపోతుంది. జనం నానా అవస్థలు పడుతున్నా అటు ప్రజా ప్రతినిధులు కాని, ఇటు అధికార యంత్రాంగం కాని పట్టించుకోవడం లేదని జనం మండిపడుతున్నారు. **పన్నుల వసూలలో మాత్రమే శ్రద్ధ..**ఇంటి పన్ను, నల్లా పన్నులు సకాలంలో కట్టించుకునే అధికారులు ఈ సమస్య పై మాత్రం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. వాడ వాడ, గల్లి గల్లికి ఫాగింగ్,మురికికాలువలలో ఆయిల్ బాల్స్, దోమల మందు పిచికారి చెయ్యాలని కోరుతున్నారు.

# అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాదిన్నర జైలు




**గంభీరావుపేట జులై 31 (మన వార్త ప్రతినిధి)** అదనపు కట్నం కోసం భార్యను వేదించిన భర్తకు ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు 1000/- రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి సృజన బుధవారం తీర్పు వెల్లడించినట్లు గంభీరావుపేట ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.ఎస్.ఐ మాట్లాడుతూ. కోనరావుపేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన కుంట నాగరాజు కు గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేటకు చెందిన వసంతతో 2005 సంవత్సరంలో వివాహం జరిగింది.కొంత కాలం వీరి కాపురం సజావుగా జరిగింది. వీరికి ఇద్దరు అమ్మాయిలు సంతానం కలుగగా కొన్నేళ్ల తర్వాత అదనపు కట్నం తీసుకురావాలని భార్యను వేదింపులకు పాల్పడగా వేధింపులు భరించలేక 2009 సంవత్సరంలో గంభీరావుపేట పోలీస్ స్టేషన్లో నాగరాజు పై వసంత ఫిర్యాదు చేయగా , పోలీసులు నాగరాజు పై కేసు నమోదు చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యుషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ యమగంటి సతీష్ గౌడ్ వాదించగా గంభీరావుపేట ఎస్ఐ , సీఎంస్ ఎస్.ఐ. రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ జనార్దన్ రెడ్డి ఏడుగురు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టాగా నేరం రుజువు కావడంతో పాటు నిందుతుడు నాగరాజు కు న్యాయమూర్తి ఏడాదిన్నర జైలు శిక్షతో పాటు 1000/- రూపాయల జరిమానా విధించినట్లు ఎస్.ఐ రామ్మోహన్ తెలిపారు.

# వ్యవసాయ కార్మికులకు 3ఎకరాల సాగుభూమి ఇవ్వాలి



**-ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలిచ్చి ఇండ్లు మంజూరు చేయాలి.**

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం. జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకల శ్రీనివాన్**

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా జులై 31 (మన వార్త ప్రతినిధి)**

సుజాతనగర్:2024, జూలై 31 బుధవారం: వ్యవసాయ కార్మికులకు మూడెకరాల సాగు భూమి ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, బుధవారం నాడు సంఘం జిల్లా కమిటీ సమావేశం మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు, బడ్జెట్లో కార్పోరేట్ లకు తాయిలాలు,పేద ప్రజలకు ధరల భారం,నిరుద్యోగం మిగిల్చారని విమర్శించారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు కూలీలకు 12000రూపాయల పథకాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు, వ్యవసాయ కార్మికుల సమగ్ర సర్వే చేయాలని డిమాండ్ చేశారు,కేరళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినట్లు 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు, వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచుతూ జీవో తీసుకురావాలని కోరారు, పేదలందరికీ ఇంటి స్థలం, ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, భూమి లేని నిరుపేదలకు సాగుభూమి ఇచ్చే పథకాన్ని తీసుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,సీఐటీయూ జిల్లా నాయకులు వీర్ల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ముదిగొండ రాంబాబు, బి.చిరంజీవి,వినోద, బత్తుల వెంకటేశ్వర్లు,మర్మం చంద్రయ్య,సహాయ కార్యదర్శులు ఆలేటి కిరణ్,నిమ్మల వెంకన్న, జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కాత్రాల తిరుపతి, జిల్లా కమిటీ సభ్యులు గండమాల భాస్కర్, నాగరత్నమ్మ,అబీద, పూర్ణిమ, మోకాళ్ళ రమేష్,రావుజ, వేణు, సిపిఎం నాయకులు వీరసత్యంతదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సమస్యపై మాట్లాడిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 31 (మనవార్త ప్రతినిధి)** అసెంబ్లీ సమావేశాలలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన సమస్య మరియు కనీస వేతనాలు జీవోల గురించి, అసంఘటితరంగా కార్మికుల గురించి సుదీర్ఘంగా మాట్లాడిన కొత్తగూడెం ఎమ్మెల్యే శ్రీ కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలుకొత్తగూడెం రీజియన్ కార్యదర్శిలిసింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్‌యరగని కృష్ణయ్య

## దొంగతనం కేసులలో నింధితులుగా ఉన్న వారు నెరప్రవృతిని మార్చుకోవాలి




**-గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

**గంభీరావుపేట జులై 31 (మన వార్త ప్రతినిధి)** గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో పట్టుబడిన వారికి ఈ రోజు స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లాలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో ఉన్న పాత నెరస్థులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని, వారు తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని,జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు.అనంతరం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

## టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 31( మన వార్త ప్రతినిధి )** కొత్తగూడెం ఇచ్చిన మాట ప్రకారం రైతుల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించడం ఎంతో సంతోషకరమని తెలంగాణ రాష్ట్ర రైతాంగం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటారని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. ఆయన మాట్లాడుతు మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పినట్లుగానే నేడు రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేసిందన్నారు. రైతు బాంధవుడు, రైతు సమస్యలు ఎరిగిన వాడు.. రైతు కష్టాలను దగ్గరుండి చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబంధించిన పంట రుణాలను మొదటివిడతలో 1 లక్ష రూపాయల చొప్పున 28018 మంది, నేడు రెండో విడతలో 1.50 వేల చొప్పున 16377 మందిరైతులకు రుణమాఫీ చేసి రైతు బాంధవుడిగా సీఎం రేవంత్ రెడ్డి మారారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే కొన్నీ గ్యారెంటీలను అమలు చేశామని, ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని అందులో భాగంగా మొన్న రూ.లక్ష వరకు రుణ మాఫీ చేయడం జరిగిందని, నేడు 1.5 లక్షలు, ఆగస్టు 15 నాటికి మొత్తం 2 లక్షల రుణ మాఫీ చేయడం జరుగుతుందన్నారు. రుణ మాఫీ చేసిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు రాష్ట్ర ప్రజలంతా రుణపడి ఉంటారని అన్నారు.

## అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సిపిఐ జిల్లా కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 31( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లైటింగ్, డెకరేషన్, సౌండ్స్, ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని స్థానిక అల్లూరి సెంటర్ నందు నూతనంగా ఏర్పాటు చేశారు. బుధవారం కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు అన్నారపు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఇట్టి వెంకట్రావు, శనగరపు శ్రీనివాసరావు, వైఎస్ గిరి, **sk** లాల్ పాషా, వేములపల్లి రాజశేఖర్, భూక్యా విజయ్, రంజిత్, కోమటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు యండ్ అన్వర్, ప్రధాన కార్యదర్శి కట్ట రమేష్, అంబటి వెంకట్, నంది వీరభద్రరావు, కే కార్తీక్ కోట్ల ప్రభాకర్, బి వెంకట్, గుర్రం ప్రసాద్, కత్తి శీను పి శ్రీనివాస్ రావు, ఆర్ వీరయ్య మస్తాన్ లు సాబీర్ పాషాని శాలువాలతో సన్మానించారు.

# ఇక్కడ తింటే ఆరోగ్యానికి హానికరం ప్రాణతకం..?

-చట్నీలో పురుగులు ..
-అపరిశుభ్రంగా కిచెన్ ..
-ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీల్లో విస్తుపోయే నిజాలు ..




**అమీన్పూర్ జులై 31 ( మన వార్త ప్రతినిధి ):** రాఘవేంద్ర టిఫిన్స్ లో తినడం ఆరోగ్యానికి హానికరం, ప్రాణాంతకమా అంటే మంగళవారం జరిగిన సంఘటన చూసినవారు నిజమే అంటున్నారు మంగళవారం ఉదయం రాఘవేంద్ర టిఫిన్స్ లో వడ పార్సిల్ తీసుకుని ఇంటికివెళ్లిన వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి టిఫిన్ చేద్దామని టిఫిన్ పార్సిల్ విప్పగా అందులో పురుగులు దర్శనమిచ్చాయి, ఆ పార్సిల్ పట్టుకొని నేరుగా రాఘవేంద్ర టిఫిన్స్ కు చేరుకొని కౌంటర్లో ఉన్న వ్యక్తికి జరిగిన విషయాన్ని తెలియజేయగా చాలా దురుసుగా ప్రవర్తిస్తూ సమాధానం చెప్పాడని కొనుగోలు చేసిన వ్యక్తి తెలిపాడు అనంతరం అతడు చేసిన ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం సాయంత్రం రాఘవేంద్ర టిఫిన్స్ లో తనిఖీలు నిర్వహించారు అపరిశుభ్రంగా ఉన్న కిచెన్ చూసి నిర్వాహకులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మండిపడ్డారు నిలువ చేసిన పదార్థాలను వంటకాలను ల్యాబ్ టెస్టుల నిమిత్తం ప్యాక్ చేసి సీలు వేసి తీసుకెళ్లారు సేకరించిన శాంపిల్స్ పరిశీలించిన తర్వాత వచ్చిన రిపోర్టు పరిశీలించిన అనంతరం ఫుడ్ సేఫ్టీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని హెూటల్ పరిశీలనకు వచ్చిన ఫుడ్ సేఫ్టీ ఫ్లయింగ్ స్క్వాడ్ హైదరాబాదుకు చెందిన అధికారిని తెలిపారు. ప్రజా ఆరోగ్యాల విషయంలో అపరిశుభ్రంగా వ్యవహరిస్తున్న హెూటల్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఇలాంటి పరిణామాలు జరిగినప్పుడు హెూటల్ సీజ్ చేసి మరోసారి హెూటల్ నడపకుండా లైసెన్సు రద్దు చేయాలని స్థానికులు డిమాండ్ చేశారు.





## బంజర గ్రామ నాయకుడు లావుడియా టిక్కులాల్ మృతదేహానికి పూలమాల వేసిన

# కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే హనుమంతరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 31 (మన వార్త ప్రతినిధి)**
సీతంపేట బంజర గ్రామ నాయకుడు పెద్దలు లావుడియా టిక్కులాల్ గారు స్వర్గస్తులైన రణి తెలుసుకొని వారి వాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ మనుపల్లి శ్రీనివాస్ గద్దం లక్ష్మణరావు షేక్ మౌలా సాహెబ్ కోమారి రవీందర్ ధరావత్ శ్రీను దారావత్ మాత్రు నాయక్ మరియు గ్రామ పెద్దలు పాల్గొని పార్థివ దేహానికి నివాళులర్పించడం జరిగింది

# గంజాయి అనుమానితులకు టెస్ట్ లు నిర్వహించిన పోలీసులు



**వేములవాడ, జూలై 31 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రుద్రంగి గ్రామపంచాయతీ ఆవరణలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గంజాయి సేవించారనే అనుమానంతో కొందరు యువకులను టెస్ట్ లు చేశారు,గంజాయి రహిత జిల్లాగా చేయడమే లక్ష్యంగా ఇటీవల ఎస్పీ అఖిల మహాజన్ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్కు డ్రంక్ అండ్ డ్రైవ్ తరహా గంజాయి టెస్ట్ మిషన్లను అందుబాటులో ఉంచారు. గంజాయి సేవించిన వ్యక్తులను టెస్ట్ కిట్ల ద్వారా గుర్తించడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని సూచించారు. గంజాయి సేవించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఇందూరి రవి, ఓదెలు, తదితరులు ఉన్నారు.

# ధరలకనుగుణంగా మేస్ చార్జీలు పెంచాలి



**జహీరాబాద్, జులై 31( మన వార్త ప్రతినిధి):** కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో జాహిరాబాద్ ఎస్సి బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్బంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి అశోక్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూడడం తగదని, సమస్యలను పరిష్కరించాలని అన్నారు. గ్రీజర్, డ్రింకింగ్ వాటర్ మిషన్ పనిచేయడం లేదని, ప్రభుత్వం ఇచ్చే మెస్ ఛార్జిలు పెంచకపోవటం తో విద్యార్థులు అర్ధాకలి తో ఉంటున్నారని, మేస్ చార్జీలు పెంచాలని, ప్యాకెట్ మని వెయ్యి రూపాయలు ఇవ్వాలని అన్నారు. పోటీ పరీక్షలకు సమయాత్తం కావడానికి అన్ని రకాల పుస్తకాలు మెటీరియల్ అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, జిల్లా కమిటీ సభ్యులు నరేష్ నాయకులు రాజు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్ నందు నోటిఫికేషన్ విడుదల..




**కరీంనగర్, జూలై 31( మన వార్త ప్రతినిధి):**
టాస్ నందు పదవ తరగతి, ఇంటర్ మీడియట్ కు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయినట్లు కొత్తపల్లిపాఠశాల ఏ. ఐ.కో-ఆర్డినేటర్ ఎలుగం మహేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.రెగ్యులర్ గా పాఠశాలకు వెళ్లి చదువుకోలేని వారు, చదువు మధ్యలో పాఠశాల మానేసినవారు, (డ్రాప్ అవుట్ అయినవారు )స్టడీ సర్టిఫికెట్ లేదా జనన ధ్రువీకరణ పత్రం ద్వారా పదవ తరగతి యందు అడ్మిషన్ పొందవచ్చునని, గతంలో పదవతరగతి పాస్ అయివుండి రెగ్యులర్ గా చదువుకోలేని వారికోసం ఓపెన్ ఇంటర్ మరో మంచి అవకాశమని కేవలం ఐదు సబ్జెక్టులు పరీక్షలు రాయడం ద్వారా ఇంటర్ పూర్తి చేసుకోవచ్చునని, ఇట్టి అడ్మిషన్లు ఆగస్టు ఎనిమిదవ తేదీనుండి సెప్టెంబర్ పదవ తేదీ వరకు జరుగునని, అడ్మిషన్ పొందినవారికి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అక్టోబర్ నెలనుండి ప్రతి ఆదివారం కాంటాక్ట్ క్లాసులు నిర్వహిస్తారాని పాఠశాల ఏ. ఐ.కో-ఆర్డినేటర్ ఎలుగం మహేశ్వర్ తెలియజేశారు, మరిన్ని వివరాలకు కొత్తపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని, లేదా 9492459884 కి ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.

## ఔరా అనిపించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**జహీరాబాద్, జులై 31( మన వార్త ప్రతినిధి):** జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధ్వంసం అయిన రోడ్డుకు మరమత్తులు చేయించి ఔరా అనిపించుకున్నారు. అల్గోల్ బైపాస్ రోడ్డు పై నిర్మిస్తున్న బ్రిడ్జ్ ప్రాంతంలో రోడ్డు పూర్తిగా ధ్వంసమై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ధ్వంసమై గుంటలుగా మరిన అట్టి రోడ్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వచ్ఛందంగా తాత్కాలిక మరమ్మతులు చేయించారు. దాతల సహాయంతో కంకర్, డస్ట్, మొరం గుంతలను పూడ్చి వేసి మరమ్మత్తులు చేయించి ప్రజల ప్రయాణానికి సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అక్బర్ హుస్సేన్, జి మల్లారెడ్డి, మొహమ్మద్ జమీలుద్దీన్, బర్కత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా కొత్తపల్లి రవి బాధ్యతలు స్వీకరణ



**శంకరపట్నం,జూలై 31(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నం పోలీస్ స్టేషన్లో నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా కొత్తపల్లి,రవి బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ పాకాల లక్ష్మారెడ్డిని కరీంనగర్ టాస్క్ ఫోర్స్ ఎస్ఐగా బదిలీ చేయగా,కరీంనగర్ లోని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కే రవి కేశవపట్నం పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు,అక్రమ మద్యం,డ్రగ్స్ తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఎక్కడైనా చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే సమాచారం అందించాలని కోరారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు.

## పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 31 (మన వార్త ప్రతినిధి )**
హైదరాబాద్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్నఏఐటీయూసీ ఆటో కార్మికులకు సంఘీభావం తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆటో కార్మికులు నిరాశ చెందవద్దని పోరాటమే అంతిమ ఫలితాన్ని ఇస్తుందని వారికి ధైర్యం కలగజేసి మీ తరపున ప్రభుత్వానికి మీ సమస్యను తప్పకుండా విన్నవిస్తారని అసెంబ్లీలో ప్రస్తావనక తీసుకువచ్చానని మళ్లీ మీకోసం ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడడానికి నావంతు ప్రయత్నం చేస్తున్నాను అని వారు తెలిపారు

## తెలంగాణ అమరుడికి నివాళులు అర్పించిన యువజన కాంగ్రెస్



**జహీరాబాద్, జులై 31( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర సాధన లో భాగంగా శారీరక బలిదానం చేసుకుని అమరుడైన. ఇషాంత్ రెడ్డి చిత్ర పటానికి జహీరాబాద్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం అమరుడైన జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం బసంత్ పూర్ గ్రామం ఇషాంత్ రెడ్డి వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ పట్టణ యువజన కాంగ్రెస్ కార్యాలయంలో ఇశాంత్ రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇషాంత్ రెడ్డి ఉద్యమ పటిమను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ళ నాగిరెడ్డి, జి కిరణ్ కుమార్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, అక్షయ్ జాడే, జగదీశ్వర్ రెడ్డి, పవన్, శరణు, అర్షద్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్ రుణమాఫీ జాబితా విడుదల..



**-జాబితాలో పేర్లు చూసుకొనుటకు ఎగబడుతున్న లబ్ధిదారులు**

**శంకరపట్నం,జూలై 31(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ లోని ఇండియన్ బ్యాంక్ రుణమాఫీ జాబితాను బుధవారం బ్యాంక్ అధికారులు బయట అంట్టియ్యడంతో లబ్ధిదారులు చూసుకొనుటకు ఎగబడుతున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర సర్కార్ మూడు విడుతలుగా నిధులు మంజూరు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు జూలై 18న రూ. ఒక లక్షలోపు రుణాలను మాఫీ చేయగా,మంగళవారం రూ. లక్షన్నర వరకు లోన్ తీసుకున్న రైతులకు మాఫీ అమలు చేసింది. అయితే మొదటి విడతలో ఇండియన్ బ్యాంక్ లో రుణం తీసుకున్న రైతులకు చాలామందికి మాఫీ కాకపోవడంతో ఆందోళన చెందారు. మొదటి విడతలో మాఫీ కాని వారి పేర్లు రెండవ జాబితాలో రావడంతో చూసుకొని మురిసిపోయారు. ఇంకా చాలామందికి రూ. లక్షన్నర లోపు మాఫీ కాలేదని బ్యాంకు అధికారులను అడగగా ఇప్పుడు మాఫీ కాని వారి జాబితా మూడవ విడతలో వస్తుందని తెలిపారు.

## వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడికి ఘన సత్కారం




**-ఎస్ టీం ఆధ్వర్యంలో అక్రమ్ ను సన్మానించిన సభ్యులు,**

**వేములవాడ, జూలై 31 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణ ముస్లిం కమిటీ ఎన్నికలలో అధ్యక్షుడిగా గెలుపొందిన మహబూబ్ అలీ (అక్రమ్) ఎస్ టీం సభ్యులు శాలువాతో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ టీం సభ్యులు మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మొహమ్మద్ అక్రం ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టీం సభ్యులు మొహమ్మద్ షబాజ్, మహమ్మద్ సోహెబ్, మొహమ్మద్ నయిం, సుకుమార్, మొహమ్మద్ అర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవీ విరమణ సహజం



**– ఎస్సారెస్పీ ఈఈ శశిభూషణ్.**

**జమ్మికుంట, జూలై 31( మన వార్త ప్రతినిధి)బీ** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, విరమణ అనంతరం కుటుంబాలతో ఆనందంగా జీవించాలని ఎస్సారెస్పీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ) శశి భూషణ్ అన్నారు. ఎస్సారెస్పీ హుజురాబాద్ డివిజన్ పరిధిలో పంపు ఆపరేటర్ గా పనిచేసిన ఉపాసి సురేందర్ జూలై 31న పదవి విరమణ పొందారు. కాగా బుధవారం సురేందర్ ఆత్మీయ వీడుకోలు సమావేశాన్ని హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈఈ శశిభూషణ్ మాట్లాడుతూ..విశ్రాంత జీవితంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడంతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పదవి విరమణ కేవలం వృత్తికే కానీ వ్యక్తిత్వానికి, మనసుకు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ లు హరి ప్రసాద్, ప్రసాద్, ఏఈలు రవి చందర్, అనిల్ రెడ్డి, పూర్ణచందర్ సహచర ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తగ్గుముఖం పట్టిన పత్తి



**జమ్మికుంట, జూలై 31( మన వార్త ప్రతినిధి)బీ** వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం మూడు వాహనంలో విడిపత్తి విక్రయానికి వచ్చింది. విడి పత్తి క్వింటాకు రూ 7,300 ధర పలికింది.సీజన్ ముగింపు దశకు రావడంతో పత్తి తగ్గుముఖం పట్టినట్లు మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ తెలిపారు.

# మేకలు ఎత్తుకెళ్లిన దొంగలు

**శంకరపట్నం,జూలై 31 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఐదు మేకలను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివవరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మోరె బసంత్ జీవనోపాధి కోసం మేకలు కాసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి తన ఇంటి వద్ద మేకల పాకలోంచి నాలుగు మేకలు ఒక గొర్రె గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెల్లారని బోరున వినిపించాడు. బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

## శాఖాంబరి రూపంలో దర్శనమిచ్చిన శ్రీ వేణుగోపాలస్వామి



**జమ్మికుంట, జులై31( మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని భగవద్గీతా జ్ఞాన మందిర్ లో బుధవారం రోహిణి నక్షత్రము ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణు గోపాలస్వామి వారిని భక్తులు వివిధ రకాల కూరగాయలతో స్వామివారిని అలంకరించారు. శాకాంబరీ ఉత్సవం ఆలయ అర్చకులు వేదపండితులు మరింగంటి సంతోష్ ఆచార్య ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ వారు కార్యక్రమంలో పాల్గొన్న వారికి అల్పాహార వితరణ చేయడం జరిగింది.

## నేటి యువత గంజాయి బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు




**–జమ్మికుంట ఎస్సై టీ వివేక్...**

**జమ్మికుంట, జులై31( మన వార్త ప్రతినిధి )** జమ్మికుంట పట్టణ ఎస్సై టీ వివేక్ మాట్లాడుతూ గంజాయి బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని,సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బుధవారం పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా సైబల్ నేరాలు తదితర అంశాలపై యువతకు పలు సూచనలు చేశారు .ఈ సందర్భంగా ఎస్సై వివేక్ మాట్లాడుతూ నేటి యువత గంజాయి బారినపడి జీవితాన్ని నాశనం చేసుకోవడం కాకుండా కుటుంబాన్ని సైతం రోడ్డు పాలు చేస్తున్నారని గంజాయి ఉందా అనే సమాచారం ఉంటే నేరుగా తమకు సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి పేరు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు కొందరు తెలివిగా మీకు 10 లక్షల రూపాయలు వచ్చాయని నమ్మించి రెండు లక్షలు కడితే పది లక్షలు డ్రా చేసుకోవచ్చని ఫోన్ చేస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని కష్టం చేస్తేనే డబ్బులు రావని ఫ్రీగా లక్షల రూపాయలు వస్తున్నాయని నమ్మించి మోసం చేసే నేరగాళ్లు ఎక్కువయ్యారని యువత జాగ్రత్తగా ఉండాలన్నారు అలాగే జూదం ఆడినట్లయితే వారి పట్ల పోలీసులు కఠినంగా ఉంటారని తెలిపారు ఎలాంటి సమాచారం ఉన్న నేరుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ టీ వివేక్ అని అన్నారు.

## ఉప్పల్-నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయండి



**– మంత్రి కోమటిరెడ్డి నీ కలిసి పరిస్థితిని వివరించిన పరమేశ్వర్ రెడ్డి...**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి,జులై31 (మనవార్త)** ఉప్పల్- నారపల్లి మార్గంలో చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేసే విధంగా చర్యలు చేపట్టనున్నట్లుగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇవే కాకుండా ఈ మార్గంలో వాహనదారులకు ఇబ్బంది లేకుండా సుమారు రూ.30 కోట్లతో మరమ్మతులను సైతం చేపడుతున్నట్లుగా మంత్రి తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ పరిస్థితులను బుధవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు నిధుల మంజూరు విషయాన్ని వెల్లడించారు. ఇదే కాకుండా ఆదివారం మంత్రి ఉప్పల్ కు వచ్చి ప్రత్యక్షంగా ఎలివేటెడ్ కారిడార్ పనులను, రోడ్డు పరిస్థితిని పరిశీలించనున్నట్లుగా చెప్పారని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

# గీతా కార్మికుని పరామర్శ



**–సర్వాయిపాపన్న మోకుదెబ్బగౌడ సంఘము**

**ఇల్లందకుంట జులై 31 (మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం లోని సీరిసేడు గ్రామానికి చెందిన గీతా కార్మికుడు నాగపురి సంతోష్ గౌడ్ వృత్తిరీత్యా జులై 18 న తాటి చెట్టు ఎక్కి ప్రమాదానికి గురయ్యాడు.అతన్ని సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ రాష్ట్ర నాయకులు పరామర్శించారు.ఈ సందర్భముగా రాష్ట అద్యక్షులు జక్కేవీరస్వామిగౌడ్ మాట్లాడుతు నిరుపేద గీతా కార్మికుడైన నాగపురి సంతోష్ గౌడ్ కు ఇద్దరు చిన్నపిల్లలని సొంత ఇల్లుకుడా లేదని ప్రభుత్వం అతని కుటుంబాన్ని ఆదుకోవాలని వీరస్వామిగౌడ్ కోరారు.త్వరగా కాటమయ్య రక్షణ కావచలు అందించి గీతా కార్మికుల ప్రాణాలు కాపాడాలని వీరస్వామిగౌడ్ అన్నారు.గత 2 సంవత్సరాలుగా ప్రమాద మరియు చనిపోయిన గీతా కార్మికులకు ఎక్సగ్రేషియా అందక ఎదిరిచూస్తాన్నారని త్వరగా ఎక్సగ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం లాగే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గీతా కార్మికులను చిన్న చూపు చూస్తున్నదని సంఘము నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ జిల్లా అధ్యక్షులు బొమ్మిడి గణపతి రాజ్ గౌడ్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ముంజాల కుమార్ గౌడ్ తో పాటు తదితరులు పాల్గోన్నారు.

# నైపుణ్యం గల ఉద్యోగికి ఉద్యోగ విరమణ ఉండదు



**హసన్ పర్తి జూలై 31 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్) :** నైపుణ్యం గల ఉద్యోగికి ఉద్యోగ విరమణతో విరామం కాదని కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి అన్నారు.బుధవారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో బిల్డింగ్ డివిజన్ కు సంబందించిన ఇంజనీర్ భవాని ప్రసాద్, ఉద్యోగ విరమణ సమావేశం లో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు. రోజు రోజుకు ఉద్యోగుల సంఖ్య తగ్గుతుంది అని వాపోయారు. ఉద్యోగ విరమణ ఉద్యోగుల అంకిత భావం, క్రమశిక్షణ, పట్టుదల నేటి తరం ఉద్యోగులు నేర్చుకోవాలి అన్నారు.అనంతరం విశ్వవిద్యాలయ పక్షానా రిజిస్ట్రార్ ఆచార్య పి. మల్లారెడ్డి, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య శాలువా, జ్ఞాపిక, పుష్పగుచ్చాల్లతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచార్య సురేష్ లాల్, అబివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి, ఆచార్య టి.మనోహర్ తో పాటు బోధనా, బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ వల్లాల పృథ్వీ రాజు తదితరులు పాల్గొన్నారు.

## దోమకుంట్ల వెంకట్రాజం నేత్రాలతో ఇద్దరు అంధులకు చూపు



**జమ్మికుంట,జులై31( మన వార్త ప్రతినిధి )**కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన దోమకుంట్ల వెంకట్రాజం (67) బుధవారం రోజున అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ జమ్మికుంట ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు మృతుడి కుటుంబ సభ్యులకు నేత్రదా నంపై అవగాహన కల్పించగా కుటుంబ సభ్యులు ఒప్పుకోవ డంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అధ్వర్యంలో, వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్ కి పంపడం జరిగింది. వెంకట్రాజం మృతి చెందిన అతని నేత్రాలతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య విజయలక్ష్మి, కుమారులు కోడండ్లు దోమకుంట్ల రమేష్ –అనిత, శ్రీనివాస్ –స్వాతిలకు, కూతురు అల్లుడు పాలడుగుల భారతీదేవి–చంద్రశేఖర్లకు సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిదురాల శ్రీనివాస్, యాద సతీష్లకు, సదాశయ ఫౌండేషన్ జాతీయఅధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధానకార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మా చారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు జిల్లా అధ్యక్షుడు నరహరి. లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

# జమ్మికుంట మార్కెట్ చైర్మన్ గిరిపై టీజేఎస్ ఫోకస్



- వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పదవి కోసం ప్రయత్నాలు...
- పొత్తులో భాగంగా జనసమితికి ఇవ్వాలనే ప్రతిపాదన...
- చైర్మన్ గిరికి రేసులో జనసమితి రాష్ట్ర నాయకురాలు అరికిల్ల స్రవంతి...

**జమ్మికుంట, జులై31( మన వార్త ప్రతినిధి )**జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పీఠం కోసం తీవ్ర పోటీ నెలకొంది. చైర్మన్ గిరి కోసం ఆశావహులు ఎవరి ప్రయత్నాల్లో వారు తలమునకలవుతున్నారు. ఈ క్రమంలోనే సరికొత్త సమీకరణాలు తెరమీదకు వస్తున్నాయి.అధికార కాంగ్రెస్‌తో ఉన్న పొత్తులో భాగంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పీఠం టీజేఎస్‌కు కేటాయించాలనే కోరుతున్నట్టు తెలుస్తున్నది.కాంగ్రెస్ గెలుపు కోసం కీలక భూమిక పోషించిన ప్రొఫెసర్ కోదండరాం (తెలంగాణ జన సమితి) టీజేఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉన్న జమ్మికుంట పట్టణానికి చెందిన అరికిల్ల స్రవంతి మార్కెట్ చైర్ పర్సన్ పదవిని ఆశిస్తున్నారు.




తెలంగాణ జనసమితి(టీజేఎస్) పార్టీ ఆవిర్భావం నుంచి తెలంగాణ ఉద్యమసారథి ప్రొఫెసర్ కోదండరాం అడుగుజాడల్లో నడుస్తూ కార్యకర్త స్థాయి నుండి జిల్లా కమిటీ సభ్యురాలుగా,రాష్ట్ర మహిళా విభాగం కో కన్వీనర్‌గా ప్రస్తుతం జన సమితి మహిళా విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు.జిల్లాలో జనసమితి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేసిన స్రవంతి.. గత రెండు సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారు. టీజేఎస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు అండదండలు, ప్రోత్సాహంతో స్రవంతి జనసమితి పార్టీలో కార్యకర్త స్థాయి నుండి జన సమితి మహిళా విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్థాయికి ఎదిగారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో కుదిరిన పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేసిన జనసమితి పార్టీకి పొత్తులో భాగంగా కొన్ని నామినెటేడ్ స్థానాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసమితి పార్టీకి సముచిత స్థానం ఇవ్వాలని ఆ పార్టీ లీడర్లు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో కీలకంగా ఉన్న స్రవంతి జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పదవి ఆశిస్తున్నట్టు సమాచారం. రాజకీయ చైతన్యం కలిగి ఉండి..విద్యావంతురాలిగా ఉన్న ఆమెకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పదవిని అప్పగించినట్లయితే సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారనే ఆ పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# వాయినాడ్ ఘటన పై విచారం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, ఆగష్టు 1,(మనవార్త)** కేరళ వరద బాధిత ప్రజలకు ఆపదలో ఉన్నవారికి మానసిక ధైర్యాన్ని,మనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందించడం సామాజిక బాధ్యత. వయనాడ్ లో వరదల వల్ల కొండచరియలు విరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.అంత్యంత హృదయ విషాదకర ఘాటనతో ఎన్నో కుటుంబాలు చిన్నా భిన్నమైయ్యాయి.చేయి చేయి కలిపి కేరళ వరద బాధిత ప్రజలకు అండగా ఉందాం. కాంగ్రెస్ పార్టీకి, నాకు కేరళ రాష్ట్రంతో ప్రత్యేక అనుబందం ఉంది. వరద బాధిత ప్రజలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సీతక్క పిలుపునిచ్చారు.